క్లుప్తంగా

క్రీడలతో మానసిక ప్రశాంతత


బెల్టులు సాధించిన క్రీడాకారులతో సీఐ ఆనంద్ కుమార్

నల్లగొండ టూటౌన్: క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ట్రాఫిక్ సీఐ ఆనంద్ కుమార్ అన్నారు. తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్, సన్ లైట్ తైక్వాండో అకాడమీల ఆధ్వర్యంలో నల్లగొండలో యాదాద్రి జిల్లా క్రీడాకారులకు ఆదివారం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. టెస్టులో అర్హత పొందిన వారికి బెల్టులు అందజేసిన సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు వారికి నచ్చిన క్రీడా పోటీల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, యాదాద్రి జిల్లా కార్య దర్శి శ్రీకాంత్, కోచ్ రవి పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న బాలకృష్ణ

నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో విక్రమార్క సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి బాలకృష్ణ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు భట్టి విక్రమార్క పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, గాజుల పున్నమ్మ, జాకో ప్రతాప్, కొర్లపాటి చిరంజీవి, కామల్ల సంపత్, తీగల నవీన్, సోయల్, పట్టేటి గోపయ్య, గామాల రవికుమార్, వనం చిన్నప్ప, గొర్రెముచ్చు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా పజ్జూరి సత్తిరెడ్డి



నార్కట్‌పల్లి: మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో పాల సంఘం సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. గ్రామానికి చెందిన పజ్జూరి సత్తిరెడ్డిని సొసైటీ చైర్మన్‌గా డైరెక్టర్‌లు ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కల్మాకోలను లక్ష్మమ్మ మోహన్‌రెడ్డి, మట్టిపల్లి నర్సింహ్మా, పులుసాని నర్సిరెడ్డి, పజ్జూరి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్‌లు పజ్జూరి నర్సిరెడ్డి, సామ సురేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, మల్లారెడ్డి, నర్సిరెడ్డి ఉన్నారు.

రేపటి నుంచి సహకార సంఘం సభ్యత్వ నమోదు

చిట్యాల: చిట్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జూలై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆ సంఘం చైర్మన్ సుంకరి మల్లేష్‌గౌడ్, సీఈఓ బ్రహ్మచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల సహకార సంఘంలో సభ్యత్వాన్ని పొందేందుకుగాను చిట్యాల, వట్టిమర్తి, వనిపాకల, నేరడ, ఎలికట్టె, ఉరుమడ్ల, వెంబాయి, తాళ్లవెల్లెంల గ్రామాల రైతులు పొందవచ్చునన్నారు.

రేపు మండల సభ

నకిరేకల్: నకిరేకల్ మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10 .30గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి మండల ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు పాల్గొనాలని కోరారు.

రైతుల అభిప్రాయాల సేకరణ


అభిప్రాయ సేకరణలో పాల్గొన్న డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీనివాస్

నకిరేకల్: రైతు భరోసాపై నకిరేకల్‌లో ఉన్న తాటికల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఆదివారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలువురు రైతులు పాల్గొని తమ అభిప్రాయలను తెలిపారు.10 ఎకరాల లోపు ఉన్న వారికి, సాగుచేస్తున్న రైతులకు ఇవ్వాలని తెలిపారు.ఆసంఘం చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో కోపరేటివ్ డిప్యూటి రిజిస్టార్ శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టార్ మహముద్ అలీ, ఏఇవో నాగరాజు, సీఇవో జగన్ మోహన్‌రెడ్డి, డైరెక్టర్లు సామ సత్తిరెడ్డి, లింగయ్య, యశోద పాల్గొన్నారు.

ఆలయాలకు ఆదరణ కరువు

- శిథిలావస్థలో ప్రాచీన శివాలయాలు
- ఎవరూ పట్టించుకోవడంలేదని భక్తుల ఆవేదన


గుడివాడలో శిథిలమవుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం


భీమారంలో శివాలయాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి(ఫైల్)

కేతేపల్లి: కేతేపల్లి మండలంలో ప్రాచీన కాలంలో నిర్మించిన పలు దేవాలయాలకు ఆదరణ కరువైంది. అలనాటి సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమై ఏళ్ల తరబడి నిత్య పూజలతో వెలుగొందిన దేవాలయాలు నేడు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వీటికి కనీస మరమ్మతులు చేయించేవారు లేకపోవటమే కాకుండా ధూపదీప నైవేద్యాలకు దిక్కే లేకుండా పోతుంది. నాటి రాజులు ఆలయాల నిర్వహణ కోసం కేటాయించిన భూములు సైతం నేడు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయాల్లో ధూపదీప నైవేద్యానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో ఆ పథకం పరిధిలోకి వచ్చిన కేతేపల్లిలోని జడల రామలింగేశ్వరస్వామి, కొర్లపహాడ్‌లోని సీతారామచంద్ర స్వామి, ఇనుపాములలోని శ్రీపచ్చలపరమేశ్వర స్వామి, గుడివాడలోని శివాలయం, ఉప్పలపహాడ్ లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో నిత్య దీపారాధన జరుగుతుంది. ఇంకా ఈ పథకం కిందకు రాని ఆలయాలు చాలా ఉన్నాయి.

శిథిలావస్థలో..

భీమారం గ్రామంలో వ్యవసాయ భూముల్లో 13వ శతాబ్దంలో కాకతీయ వంశానికి చెందిన నిర్మించిన పార్వతీ పరమేశ్వరస్వామి ఆలయాలు నేడు నిరాదరణకు గురయ్యాయి. ఇందులో ఒకటి మూసీ నది ఒడ్డున ఉండగా మరోటి కాప్రోలు వెళ్లే దారిలో ఉంది. ఆలయాల నిర్వహణను ఎవరూ పట్టించుకోక పోవటంతో వాటి చుట్టూ కంప చెట్లు పెరిగి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆలయ ప్రవేశ మండపం, మహామండపం, గర్భాలయంలో ఉన్న శివాలయం గోడల బైటి వరుస రాళ్ళు, పైకప్పు రాళ్ళు కూలిపోతున్నాయి ఆలయం చుట్టూ, పైన ముళ్ల పొదలు పెరిగి చారిత్రక కట్టడం ఉనికికే ప్రమాదం ఏర్పడింది. కాని ఆలయంలోని శివలింగం, నంది, శివపార్వతుల విగ్రహాలు మాత్రం ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆలయం చుట్టూ ముళ్ల పొదలను తొలగించి, పడిపోయిన రాళ్ళను యధాస్థానంలో పునర్నిర్మిస్తే ఆలయాలు అలనాటి వైభవాలను సంతరించుకుంటాయని పలువురు పురావస్తుశాఖ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక కొర్లపహాడ్ గ్రామంలో హైవే ఉంటఉన్న 500 ఏళ్ల చరిత్ర కలిగిన అంజనేయస్వామి ఆలయం ఆదరణకు నోచుకోక శిథిలమైపోతుంది.

మాన్యం భూములు అన్యాక్రాంతం

గుడివాడలోని జంగాల కాలనీలో రాతిబండపై పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శిథిలమవుతుంది. దేవాలయానికి మాన్యం భూములు ఉన్నప్పటికీ దాని నిర్వహణను పట్టించుకునే నాధుడు కరువయ్యారు. దేవాలయానికి చెందిన భూములను చాలా వరకు సమీపంలో వ్యవసాయ భూములు ఉన్న రైతులు ఆక్రమించుకుని సేద్యం చేసుకుంటున్నారు. దేవాలయ స్థలంలో కొందరు పశువుల కొట్టాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రాచీన దేవాలయాలను అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

హిందూ దేవాలయాలను పరిరక్షించాలి



ఆదరణ లేకపోవటంతో గ్రామీణప్రాంతాల్లో వందల ఏళ్ళ చరిత్ర కలిగిన దేవాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. పూర్వీకులు ఎంతో కష్టపడి నిర్మించిన దేవాలయాలు కనుమరుగు కాకుండా పరిరక్షించాలి. స్థానిక చరిత్ర, సాంస్కృతికి అద్దం పడుతున్న వారసత్వ కట్టడాలను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించాలి.
– చెనగాని వెంకన్నగౌడ్, ఇనుపాముల

హద్దులు నిర్ణయించాలి



గ్రామంలో వెంటేశ్వరాస్వామి ఆలయ భూములను సంబందిత అధికారులు పట్టించుకోక పోవటంతో ఏటేటా అన్యాకాంతమవుతున్నాయి. కబ్జాకు గురైన ఆలయ భూములకు అధికారులు హద్దు రాళ్ళు నిర్ణయించి కబ్జాదారుల నుండి స్వాధీనం చేసుకోవాలి. ఆయా భూములను కౌలుకు ఇచ్చి వచ్చే ఆదాయాన్ని ఆలయంలో ధూపదీప నిర్వహణకు కేటాయించాలి
– ఏపూరి జగన్నాథం, గుడివాడ

పేదల పక్షాన పోరాటాలు కొనసాగిస్తాం


చిట్యాలలో శిక్షణ శిబిరాలలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

చిట్యాల: పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలను కొనసాగిస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. చిట్యాలలో ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సీపీఎం పార్టీ రాజకీయ శిక్షణ శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం దేశాభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టి అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు అవసరమైన నిధులను విడుదల చేసి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అంతకుముందు రాజకీయ శిక్షణ కార్యక్రమాల ప్రారంభ సూచకంగా పార్టీ జెండాను ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఎగురవేశారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, జిట్ట సరోజ, మల్లం మహేష్, పార్టీ మండల రూరల్ కార్యదర్శి అర్రూరీ శ్రీను, నాయకులు పామనగుళ్ళ అచ్చాలు, శీలా రాజయ్య, చింతపల్లి భయ్యన్న, కుమ్మరి శంకర్, దండు రవి, ఐతరాజు నర్సింహ్మా, కత్తుల లింగస్వామి, లడే రాములు, మెట్టు నర్సింహ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘాల డైరెక్టర్లు, చైర్మన్‌ల ఎన్నిక


పాల ఉత్పత్తిదారుల పాలకవర్గ చైర్మన్, డైరెక్టర్‌లు

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల, వెలిమినేడు గ్రామాల్లోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం డైరెక్టర్లు, చైర్మన్‌ల ఎన్నికను ఆదివారం నిర్వహించారు. తాళ్ళవెలెంల గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన చైర్మన్‌గా బత్తుల వెంకటేశం, నూతన డైరెక్టర్‌లుగా తన్నీరు చంద్రమౌళి, నల్లబెల్లి హరికుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, డైరెక్టర్‌లు పజ్జూరు అజయ్‌కుమార్ రెడ్డి, చెర్కుపల్లి వెంకటయ్య, మాలిగ నర్సింహ, దోసపాటి యాదయ్య, బత్తుల శ్రీను, గుణగంటి లక్ష్మయ్య, నకిరేకంటి అంజయ్య, నాయకులు గోపగోని వెంకన్న, బుచ్చిరాములు పాల్గొన్నారు.

వెలిమినేడు చైర్మన్‌గా యాదయ్య..

మండలంలోని వెలిమినేడు గ్రామ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం చైర్మన్‌గా మారగోని యాదయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్‌లుగా దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, ఏర్పుల నర్సింహ్మా, ఏనుగు చంద్రకళ, ఉంగరాల పటేల్, మెడబోయిన అంజయ్య ఉన్నారు. నూతన పాలకవర్గ సభ్యులను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బోంతల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, గోలి గణేష్, కాటం సత్తయ్య, దేశబోయిన లింగస్వామిలు అభినందించి సన్మానించారు.

పది ఎకరాల లోపు భూమి వారికే రైతు భరోసా ఇవ్వాలి


మాట్లాడుతున్న పాశం సంపత్‌రెడ్డి


రామగిరి(నల్లగొండ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందించనున్న రైతు భరోసా పథకం 10 ఎకరాల లోపు మాత్రమే ఇవ్వాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం తిప్పర్తి రైతు వేదికలో ఏర్పాటు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐటీ కట్టే వారికి మినహింపు ఇవ్వాలని లేకపోతే చాలా మంది పేద వారు నష్టపోయే అవకాశం ఉందన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎంపీలకు రైతు భరోసా ఇవోద్దని రైతులు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, సీఈఓ బిక్షమయ్య, వైస్ చైర్మన్ కందుల రేణుక, గోదా కష్టారెడ్డి, గుండు శ్రీను, జాకెట్ మోష, కిన్నెర అంజయ్య, వనపర్తి శ్రీరాములు, బ్రహ్మాచారి, నలపరా శ్రీనివాస్, మోహన్, చిలక శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర మాద శ్రీనివాస్ రెడ్డి, దుప్పలపల్లి సైదులు, ఏఈఓలు లక్ష్మీనారాయణ, గోపి, రజిత పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న అధ్యాపకుడు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో ఉన్న మైత్రి అకాడమీ నందు ఆదివారం నిర్వహించిన ఉచిత అవగాహన సదస్సుకు అనూహ్య స్పందన వచ్చినట్లు డైరెక్టర్లు పాముల అశోక్, వంటల రాకేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీకె మధు విద్యార్థులకు జీకే కరెంట్ అఫైర్స్ బోధించారన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారన్నారు. ఉచిత స్టడీ మెటీరియల్‌తో పాటు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ఎస్సై, కానిస్టేబుల్‌తో పాటు వివిధ పోటీ పరీక్షలకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రమేష్‌యాదవ్


నియామకపత్రం అందుకుంటున్న రమేష్

నాంపల్లి : ఐఎన్‌టీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నాంపల్లి మండలంలోని ఫకీర్‌పూర గ్రామానికి చెందిన ఉగ్గపల్లి రమేష్‌యాదవ్‌ను నియమిస్తూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంబటి సోమన్న పాల్గొన్నారు.

నోముల శ్యామ్ సేవలు గొప్పవి

నల్లగొండ టౌన్ : ఉద్యోగ నిర్వహణలో, అయ్యప్ప మాలధారణ సమయంలో గురుస్వామిగా నోముల శ్యామ్ చేసిన సేవలు గొప్పవని హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలనుపాక రవికుమార్ కొనియాడారు. రామగిరిలోని అయ్యప్ప స్వామి దేవాలయ గురుస్వామిగా, కలెక్టరేట్‌లో ఆఫీస్ సబార్డినేట్‌గా 34 సంవత్సరాలు పని చేసిన శ్యామ్‌ను ఆదివారం ఆలయంలో ఆయన సన్మానించారు. శ్యామ్ 11 సార్లు ఉత్తమ సర్వీస్ అవార్డు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిశాల అశోక్ గురుస్వామి, సాంబయ్య, మేడం విశ్వప్రసాద్, ఉప్పల కమలాకర్, కరుణాకర్ శ్యామ్, తుపాకి బిక్షం, రేపాల భద్రాద్రి, రాములు, బంగారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న చంద్రమౌళి

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, వాసిపాక ముత్తిలింగం, పల్లేటి వెంకటయ్య, నాంపల్లి శంకర్, నాగభూషణ్, ముఖేష్ పాల్గొన్నారు.

మెరుగైన సేవలతో గుర్తింపు


ప్రభావతిని సన్మానిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్ : విధి నిర్వహణలో మెరుగైన సేవలను అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. ఆదివారం స్థానికంగా జరిగిన ఉపాధ్యాయురాలు నేలపట్ల ప్రభావతి సత్యనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయురాలిగా ప్రభావతి చేసిన సేవలను పలువురు బీసీ సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, కౌన్సిలర్ ఎరసాని వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, మానస, శివరామకృష్ణ, డా. మౌనిక, డా. శరత్‌కుమార్, అనూష, మాధవ్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

నల్లగొండ టౌన్ : వ్యవసాయ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ నూతన ప్రభుత్వం భూమి లేని పేదలకు 12 వేలు, కౌలు రైతులకు 15 వేలు, ఇల్లు లేని వ్యవసాయ పేదలకు ఇంటి స్థలం ఇచ్చి కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తామని హామీలు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, దండంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, మన్నె బిక్షం, చింతపల్లి లూర్దు మారయ్య, బొడ్డు బాల సైదులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : విశ్వబ్రాహ్మణులు జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని వనపర్తి డిప్యూటీ కలెక్టర్ చొల్లేటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జెఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ-నల్లగొండ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విశ్వ బ్రాహ్మణులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొండోజు కృష్ణమాచారి, దాసోజు శ్రీనివాస్, పెదొంట సోము, బొడ్డుపల్లి రామకృష్ణ, కృష్ణామాచారి పాల్గొన్నారు.

విద్యుత్‌రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిన ఘనత బీఆర్‌ఎస్‌దే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని తీవ్ర సంక్షభంలోకి నెట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికే దక్కుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యుత్ సంస్థల నిర్వహణ, కోనుగోలు విషయంలో మాజీ సీఎం, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అవకతవకలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. గడిచిన పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సంస్థల నిర్వహణ, విద్యుత్ కొనుగోలు విషయంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.80వేల కోట్లు అప్పు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా చెప్పిందని తెలిపారు. ఈ చర్చలో భాగంగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విద్యుత్ కొనుగోలు చత్తీస్‌ఘడ్ నుంచి చట్టప్రకారం జరిగిందని, ఏమైన అవినీతి జరిగిందని భావిస్తే జ్యుడిషియల్ విచారణ ఆదేశించమని చెప్పింది ఆయనే అన్నారు. మాజీ మంత్రి కోరిక మేరకే కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ నర్సింహ్మారెడ్డి కమీషణ్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. మాజీ మంత్రి నిజాయితీ పరుడైతే చత్తీస్‌ఘడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం సక్రమమే అని కమీషన్ ముందు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్‌ఎస్ హాయాంలో సబ్‌స్టేషన్‌లో ఉన్న లాబుక్‌లను తీసి చూస్తే 12 గంటలకు మించి కరెంట్ ఇవ్వలేదని తెలినట్లు తెలిపారు. అట్టి లాబుక్‌లు మాయం చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విచారణ కమీషన్‌కు సహకరించి నిజాయితిని నిరూపించుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్‌ను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. సూర్యాపేట, నల్లగొండ జిల్లా ప్రజలు దోషిగా చూస్తారు కాబట్టే మాజీ మంత్రి కమీషన్ ముందు హాజరు కాకుండా తప్పించుకు పోతున్నావని అన్నారు. మాజీ మంత్రి నల్లగొండ జిల్లాకు మచ్చ తేవొద్దని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, బెజవాడ సైదులు, వల్లపు శ్రీనివాసరెడ్డి, బూరుగు శ్రీను, ధార బిక్షం, రెడ్డిపల్లి వీరస్వామి, ఆకుల కృష్ణ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి


మాట్లాడుతున్న చలకాని మల్లయ్య

శాలిగౌరారం: రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుప్పనున్న రూ.2 లక్షల రుణమాఫీలో కటాఫ్ నిబంధనలు పెట్టకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని సీపీఎంపార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2018 సంవత్సరం తర్వాత బ్యాంకుల ద్వారా పంటరుణాలు పొందిన రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తింపచేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారుణమన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులందరికి రుణమాఫీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ నేడు అధికారంలోకి రాగానే మాటమార్చి రైతులను మోసం చేసేందుకు ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వేలాదిమంది రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి రైతులందరికి రుణమాఫీ వర్తింపజేసి రైతులకు మేలు చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య, చలకాని కుమార్, మక్క బుచ్చిరాములు, గుండ్లపల్లి వెంకన్న, డెంకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

‘రైతు భరోసా’ అమలుపై అభిప్రాయ సేకరణ


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై ఆదివారం మండలకేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించి రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం ద్వారా అందించే ఆర్థికసాయాన్ని రైతులకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు తమ అభిప్రాయాలు, సూచనలను అధికారులకు వివరించారు. రైతుల సూచనలను రాష్ట్రస్థాయి అధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శివరామ్‌కుమార్, క్లస్టర్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌కుమార్, సీఈఓ బండ మాల్లారెడ్డి, ఏఈఓలు ముజాయిద్, రమ్య, రమణ, సిబ్బంది చెరుకు చంద్రయ్య, కారింగు సైదులు, బొజ్జ సురేష్, నీలం రాంబాబు, కె సైదమ్మ , నర్సింహ ఉన్నారు.

ప్రభుత్వ అధికారికి సేవా గుణం వస్తే మంచి ఫలితాలు


లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న సహ ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ అధికారికి సేవా గుణం వస్తే మంచి ఫలితాలు వస్తాయని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. ఆయన ఆదివారం నల్లగొండలోని ఏచూరి గార్డెన్స్‌లో జరిగిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కడారు లక్ష్మారెడ్డి పదవీ విరమణ సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లక్ష్మారెడ్డి 32 సంవత్సరాలుగా సేవా గుణంతో విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన సేవా గుణంతో అసిస్టెంట్ జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిగా పదోన్నతి పొందారన్నారు. అనంతరం లక్ష్మారెడ్డిని సహ ఉద్యోగులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పి. గామయ్య, గుంతకండ్ల దామోదర్‌రెడ్డి, జె.శేఖర్‌రెడ్డి, జి.వెంకట్‌రెడ్డి, కొల్లు బాలకృష్ణ, ఆర్.కోటాజీ, సంగారెడ్డి, ఎం. పిరంగి, బి.లక్ష్మణ్, పి.నరోత్తమ్‌రెడ్డి, కె. భూక్య, ఆర్.సత్యనారాయణ, ఎ.వెంకటరాంరెడ్డి, ఎం. శ్రవణ్‌కుమార్, ఆకుల రవి, సీహెచ్.కృష్ణయ్య, రాము యాదవ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత

నాంపల్లి: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు కోసం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ ఆదివారం పాఠశాలలో సొంత ఖర్చులతో బోరు వేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ విజయశ్రీ,ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు మట్టిపల్లి శ్రీశైలం ,నాంపల్లి సతీష్,కిరణ్‌కుమార్‌రెడ్డి,నకిరేకంటి రఘుగౌడ్,పంగ లింగస్వామి,నాంపల్లి శివ పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వేములపల్లి : యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని యువతతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడి యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు తమవంతుగా బాధ్యతగా పిల్లలపై నిఘా ఉంచాలని, మాదకద్రవ్యాలు సేవించినా, అమ్మిన వారి గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమావేశమైన చిత్తలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-96 బ్యాచ్ విద్యార్థులు